స్థానం 1925 రిజిస్టరు నెం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 282 :: హైదరాబాద్ 14-11-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

మీరాలం చెరువువద్ద నిర్మిస్తున్న "జూ"

తృతీయ ప్రణాళికలో రు. 24 లక్షల మంజూరి

హైదరాబాద్, నవం 13

మీరాలం టాంకువద్ద జంతు వదర్శనశాల నిర్మాణం కొనసాగడానికి తృతీయ ప్రణాళికలో రు. 24లక్షల్ని రాష్ట్రప్రభుత్వం కేటాయించినటుల అధికారికంగా తెలుస్తున్నది.

"జూ"కు మొత్తం రు. 44 లక్షల ఖర్చవుతుందని అంచనా. 1959 నుండి 1965 వరకూ నిర్మాణం జరుగుతుంది. 800 ఎకరాల విశాల స్థలములో అది నిర్మించబడుతున్నది.

రెండో బాండుంగ్ సమావేశం జరగాలి

ఇండోనీషియా విదేశాంగమంత్రి సుబాండ్రియో సూచన

కలకత్తా, నవం 13

ఆఫ్రికా, ఆసియా దేశాల ఆర్థిక, రాజకీయ సమైక్యతా సాధనకై రెండో బాండుంగు సమావేశం జరగాలని ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాండ్రియో జకార్తానుండి టోకియో వెడుతూ డమ్డం విమానాశ్రయములో ఆగినప్పుడు సూచించారు.

నూతన ఆఫ్రికా రాజ్యాల అవతరణ, ఈ దేశాల సమైక్యత దృష్ట్యా ఆ సమావేశం అవసరమని ఆయన అన్నారు.

ఏజాతికైనా, దేశానికైనా పిల్లలే అమూల్యమైన పెన్నిధి

వ్యవసాయాభివృద్ధితోబాటు పారిశ్రామికాభివృద్ధి

అత్యవసరమనీ, అందుకే సాంకేతిక శిక్షణ కేంద్రాల్ని పెంపొందిస్తున్నామని ముఖ్యమంత్రి

నంద్యాల, నవంబరు 13

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయాభివృద్ధితోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి కెంచాలనే ఉద్దేశ్యంతో సాంకేతిక శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య గత దిన నంద్యాలలో శ్రీ ఈపూరి శేషయ్యశెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశాలను ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

తర్వాత శ్రీ ఈపూరి శేషయ్యశెట్టి చిత్రపటాన్ని ప్రణాళిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఆవిష్కరించి స్వర్గీయుని సేవల్ని ప్రస్తుతించారు.

ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు.

"ధనికులు తమధనాన్ని ప్రజావసరాలకు; జ్ఞాపకార్థమై శ్రీ ఈపూరి శేషయ్య లాగా ప్రతి ధనికుడు అనుసరిస్తే ఎంతో బాగుంటుంది. ఆయన కుడు; ఏసుక్రీస్తు, బుద్ధుడు లాంటి వారు ఈ వాటికి వారుచేసిన మంచి కార్యాలను మనము అనుకుంటున్నాము. "పుట్టినప్పుడు మనం బట్టతో రాలేదు వెళ్ళేటప్పుడు బట్టతో పోము" కాని జ్ఞాపకార్థమై చేసిన మేలు స్థిర స్థాయిగా వుంటుంది.

మన ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వాన జరుగుతున్న పంచవర్ష ప్రణాళిక వత్తశాలను అమలు పరచాలంటే సాంకేతిక నైపుణ్యములో అభివృద్ధి వుండేటే మన ఆశయాలు దిగ్విజయమవుతాయి. ఇప్పుడు మన రాష్ట్రంలో ఎనిమిది పాలిటెక్నిక్ పాఠశాలలు గలవు. ప్రతి గ్రామంలో పారిశ్రామికంగా అభివృద్ధికెంచాలి. అందుకే "సైన్స్ కార్పొరేషన్" స్థాపించి ఆర్థికంగా సహాయం చేయాలని వున్నాము."

తర్వాత మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు కూడా సాంకేతిక జ్ఞానాన్ని గురించి వివరించారు.

శ్రీ టి వెంకట సుబ్బయ్య శెట్టి వందన సమర్పణ చేశారు.

ముఖ్య మంత్రి, మంత్రులు నంద్యాలకు రాగానే రహదారి బంగళా దగ్గర మున్సిపల్ అధ్యక్షులు; ఉపాధ్యక్షులు; తాలూకా కాంగ్రెసు సంఘ సభ్యులు; శాసన సభ్యులు, చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు ఘనమైన స్వాగతమిచ్చారు. ఈపూరి శేషయ్య శెట్టి పాలిటెక్నిక్ ట్రస్టీలు కూడా స్వాగత మిచ్చారు.

విద్యార్థులు తమకు చిక్కిన సదవకాశాల్ని జారవిడువరాదు

అన్వరుల్ ఉలూమ్ కళాశాలలో ఉపముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, నవం 13

వివిధ భాషాభిమానుల యందు ఐక్యత సాధించి భారతీయ భాషల అభివృద్ధి చేయుటకు ఆయా భాషాభిమానులతో కూడిన ఒకేఒక సంఘాన్ని స్థాపించుట చాలా ముఖ్యమని అన్వరుల్ ఉలూమ్ కళాశాల ఉర్దూ, అరబ్బి, తెలుగు, హిందీ భాషా సంఘముల వారంభిస్తూ ఉప ముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి అన్నారు.

"ప్రస్తుతం భాషావిషయాలను పరిష్కరించుటే దేశమునకు ముఖ్య సమస్యగా తయారయింది. ఈవిషయంలో విద్యార్థులపాత్ర చాలా ఉంది. ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను విధిగా నేర్చుకొనుటే గాక భారతీయ ప్రతి భాషాభివృద్ధికి దోహదం చేయాలి. విద్యార్థులుతమసంఘాల ద్వారావిద్యస్థాయిని అభివృద్ధి చేయుటేగాక సమ్ప్రివర్తన నలవరచుకోవాలి. కాని సమ్మెలు మొదలగు వాటిని చేయగూడదు. భవిష్యత్తులో భారవాహులు కానున్న నేటివిద్యార్థులు తమకుచిక్కిన సదవకాశాలను వినియోగించుకోవాలి" అని శ్రీ రంగారెడ్డి విద్యార్థులకు హితవు చెప్పారు.

కళాశాలప్రిన్సిపాల్ శ్రీ సయ్యద్ అలీఅక్బర్ మంత్రిగారికి ఆహ్వానము చెప్పగా ఉర్దూ, తెలుగు, హిందీ, అరబ్బి సంఘాల అధ్యక్షులు స్వాగత పత్రాలు చదివారు.

ఉర్దూసంఘ కార్యదర్శి శ్రీ హాబీబుర్ రహమాన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మీగోవు అధికంగా పాలిస్తున్నదా?

స్టాక్ హోమ్, నవం 12

మన ప్రవర్తనను బట్టి గోవులందు పాడి అభివృద్ధి జరుగు విషయంపై వేడ్లో ఆశ్చర్యకరమైన ప్రయోగం చేయబడుతున్నది.

ఐంటగా పుట్టిన దశలు గోవులందు ప్రతి ఐంటనుండి ఒక గోవుచొప్పున ఐదు గోవులను విడదీసి సమష్టి గోక్షేత్రమున అధునాతన పద్ధతుల ద్వారా సంరక్షించి మిగతా వాటిని సంస్థ ఉద్యోగి శ్రీమతి స్వియా జాన్సన్ పర్యవేక్షణలోనుంచగా ఆమెచే మిక్కిలి ప్రేమచే పోషింపబడిన గోవులు క్షేత్రము నందలి గోవులకన్న 70-80 % పాలు పాలనివ్వగలిగాయని ఎట్టి పరిస్థితిలోను 40 % నకు కుంచయివ్వలేదని యివ్వటికి జరిపిన ప్రయోగాల వల్ల ఋజువైంది.

వడ్డియారం స్టేషన్ సమీపాన దారిదోపిడి

సిద్దిపేట, నవంబర్ 13

ఎన్- కాలయ్య తన కుటుంబ యుక్తంగా సిద్దిపేట తాలూకా యందలి దొంగల ధర్మారమునుండి వడ్డియారం రైలు స్టేషన్‌కు నవంబర్ 8 న బండిలో వెళ్ళుచుండగా స్టేషన్ సమీపమున యిద్దరు కర్రల ధరించిన అపరిచిత వ్యక్తులు వారందరినీ భయపెట్టి బంగారు నగలను, యితర వెలగల వస్తువులను దోచుక వెళ్ళారట. సమాచార మందగనే పోలీస్ నేర జరిగిన చోటికి వెళ్ళి పరిశీలించి విచారణ ప్రారంభించింది. ఇంతవరకు నేరస్థులెవరో తేలలేదు.

అమీర్‌పేట హత్యకేసు

శ్రీ బి. భాస్కరరాజుచే పునర్విచారణ

హైదరాబాద్ నవం 13

అమీర్‌పేట ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ హిందయతుల్లాను హత్యచేశాడని నేరచట్టం 302వ సెక్షన్‌క్రింద నేరమారోపించగా హైదరాబాద్ అడిషనల్ సెషన్స్‌జడ్జి మొహమ్మద్ ఖాన్‌కు అన్యాయిడు విధించి యుండిరి.

పైతీర్పునముపై ముద్దాయి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు అపీల్‌చేసుకోగా పునర్విచారణకై హైకోర్టు ఆదేశించినది. నగర ప్రధాన న్యాయమూర్తి మరియు అడిషనల్ సెషన్సు న్యాయమూర్తి అగుచున్న బి. భాస్కరరాజువిచారణ ప్రారంభించారు.

ట్రయల్ కోర్టులో రికార్డు చేయబడిన అప్రూవర్ వాఙ్మూలము తనకు యివ్వబడలేదని ముద్దాయి తనఅపీలులో పేర్కొన్నాడు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ముద్దాయి ఇతర 6 గురితోకలిసి కుట్ర చేసి 1958 ఫిబ్రవరి 28న శ్రీ హిందయతుల్లాను చంపి శవాన్ని దేవదాస్ సహాయంతో శాంతాస్ మఠములో దాచారట. దేవదాస్ తరువాత అప్రూవర్‌గా మారాడు. పైహత్యకోసంబంధము న్న ఫకరుద్దీన్ అనుముద్దాయి పరారీలో ఉన్నాడు.

తిరిగి రాజకీయాల్లో ప్రవేశించేది లేదు

జయప్రకాశ్ వివరణ

పాట్నా, నవం 13

తాను తిరిగి రాజకీయాలలో ప్రవేశిస్తున్నట్లు వ్యాపించిన వదంతుల్ని శ్రీ జయప్రకాశ్ నారాయణ ఖండించారు. ఆచార్య కృపలాని కూడ పార్టీలో మా చేరకూడదనినిర్ణయించుకొన్నందుకు జయప్రకాశ్ హర్షం వెలిబుచ్చారు.

అస్సాంలో భాషాకలతలపట్ల తన తీవ్రవిచారాన్ని వెలిబుచ్చుతూ భాషా సమస్యను సమంజసంగాపరిష్కరించాలన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో త్రాగుడు నిషేధం

వచ్చే ఏప్రిల్‌నాటికై అమలుజరగాలని శ్రీమన్నారాయణ అభ్యర్థన

న్యూఢిల్లీ, నవం 13

అధమం వచ్చే ఏప్రిల్‌లో తృతీయ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించే సమయానికైనా బహిరంగ ప్రదేశాలలో త్రాగుడును నిషేధించాలని ప్లానింగు కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ నిన్న యిక్కడ కేంద్ర మద్యనిషేధకమిటీ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు-

హోం వ్యవహారాల మంత్రి శ్రీ బి.ఎన్, దాతార్ అధ్యక్షత వహించారు-

దేశ వ్యాపితమైన మద్యనిషేధ కార్యక్రమం ఉండాలని శ్రీమన్నారాయణఅంటూ ప్రస్తుతం కొన్నిచోట్ల ఉండటం వలన దొంగరవాణా ఎక్కువగా ఉందన్నారు.

మద్య నిషేధాన్ని రద్దుచేయాలనే వాదనను శ్రీమన్నారాయణ, దాతార్ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ కట్టుదిట్టంగా నిషేధాన్ని అమలు జరపాలని అన్నారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

ముసిలివారికి మురిపెపు వార్త

లండన్, నవం 13

అమెరికా ఆధిపత్యంగల ఒక టైప్‌రైటర్ ఉత్పత్తిదార్ల సంస్థ యికముందు 50 సంవత్సరాలకు పైబడిన వయస్సుగలవారికే ఉద్యోగం యివ్వబడగలదని ప్రకటించుట యిచట ఆశ్చర్యాన్ని కలిగించింది.

వయస్సు మళ్ళినవారికన్న యువకులే ఉత్సాహంతో పని చేయగల యీ రోజుల్లో పై ప్రకటన చేయుట ఆశ్చర్యకరంగా ఉంది.

"నీ వయస్సు 50 యేళ్ళు దాటిందా? నీవు బాధ్యతాయుత అధికార పదవికై అన్వేషిస్తున్నావా? అట్లయితే మేము గాలించుచున్న వ్యక్తివి నీవే." అని స్మిత్ కారోనా సంస్థ నిర్వహణ డైరెక్టర్ శ్రీ ఎస్-ఎల్- మాలే మిడ్‌లాండ్స్ వార్తాపత్రికలో ప్రకటించాడు.

ఆగ్నేయ ఆసియాకు జపాను ఎగుమతులు

పెంచబడగలవని ప్రధాని ఇకెడా ప్రకటన

టోకియో, నవం 13

కొలంబో ప్రణాళిక క్రింద అభివృద్ధిని పూరించుకొనే దేశాలకు జపాన్ అధికంగా సహాయమివ్వగలదని జపాన్ ప్రధాని హయాటోఇకెడా నేడు వాగ్దానం చేశారు.

జపాన్‌లో తొలిసారిగా జరుగుతున్న కొలంబో ప్రణాళిక 12వ సమావేశంలో ప్రసంగిస్తూ ఇకెడా పై హామీ ఇచ్చారు.

కొలంబో ప్రణాళిక దేశాలు పరస్పరం సహాయంచేసుకొనడాన్ని ఒకదానిపై మరొకటి ఆధారపడటాన్ని ప్రోత్సహించాలని వీరన్నారు. 1954లో జపాన్ ఈప్రణాళికలో చేరినప్పటినుండి 2560మేల చాలర్ల మేరకు సహాయాన్నిచ్చింది. ఆగ్నేయ ఆసియా దేశాలకు జపాన్ తన ఎగుమతుల పెంచగలదని అన్నారు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదం

సామరస్యంగా పరిష్కరింపబడగలదని యను విశ్వాసం

ఆగ్రా, నవం 13

ఇక్కడికి వచ్చిన బర్మా ప్రధాని యును ఇండియా-చైనా సరిహద్దు వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కరింపబడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తీకరించారు.

ఈ సమస్యా పరిష్కారానికి తగు ఎత్తికను ప్రదర్శిస్తే సామరస్య పూర్వకంగా పరిష్కారం అయి తీరుతుందని అన్నారు.

ఫతేపూర్ సిక్రీవద్దబర్మాప్రధానిని పత్రికా ప్రతినిధులు కలుసుకున్నారు. బర్మాకుగూడా చైనాతో సరిహద్దు వివాదం వున్నదని అది పరిష్కారం కావడానికి ఆరు సంవత్సరాలు పట్టినదని ఇక చైనాతో ఇండియాకు పర్వదిన సరిహద్దు వివాదం ఇటీవలదేనని అన్నారు.

అవినీతి నిర్మూలనశాఖ అధికారుల సమావేశం

ఈ నెల 21న ఢిల్లీలో

న్యూఢిల్లీ, నవం 13

ఈ నెల 21న ఢిల్లీలో అవినీతి నిర్మూలన శాఖలో పని చేసే ప్రత్యేక పోలీసు సిబ్బంది అధికారులు తొలిమారుగా సమావేశమవుతున్నారు.

వీరి సమావేశాన్ని కేంద్ర హోం మంత్రి పండిత్ పంత్ ప్రారంభిస్తారు. అవినీతి నిరోధక శాఖ కేంద్ర హోం వ్యవహారాలకు సంబంధించినది.

చాచా నెహ్రూ జిందాబాద్

నేడే 71 వ జన్మదినోత్సవం

ప్రధాని నెహ్రూకు ఎం.పి.ల అభినందనలు

న్యూఢిల్లీ, నవం 13

నేటి సాయంత్రం ప్రధానినెహ్రూను కాంగ్రెసు ఎం.పి. లు కలుసుకొని శుభాభినందనలు తెలిపారు. నెహ్రూకు రేపు 71 సంవత్సరాలు నిండుతవి. పలువురు పూలమాలలవేశారు. నెహ్రూ జన్మదినోత్సవ కేక్‌ను కోసి సభ్యులకు పంచిపెట్టారు.

బాలల సంక్షేమంపట్ల శ్రద్ధవహించాలని రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, నవం 13

పిల్లలు జాతికి అతివిలువైన సంపద అని, వారి సమస్యలకు ప్రాధమస్థానాన్ని ఇవ్వాలని, స్థానికసంస్థలను, రాష్ట్రప్రభుత్వాలను పిల్లల తల్లిదండ్రులను బాలల దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ కోరారు.

దేశవ్యాప్తంగా జరుపబడుచున్న యీదినవసంపైఉద్దేశ్యాలకు దోహదం చేయగలదనిశాంతిమేణా 14నవంబర్ భారతదేశపు పిల్లల బాగోగుల ఉద్యమ దినముగా పరిణమిస్తున్నదని భారతదేశమేగాక యితరదేశాలలో గూడ పిల్లల జీవనస్థాయిని అభివృద్ధిచేయుటకు, మంచివిద్యావసతులు ఆటస్థలాలు కల్పించుటకు, ఇంటాబయటా తగు సంరక్షణకు ఎక్కువ సమయము సంపదలు వినియోగించబడుతున్నాయని వీరన్నారు. ఖాని పౌరుల అభివృద్ధికన్న ఏజాతికైనా వేరే ముఖ్యసమస్య లేదని రాష్ట్రపతి నేడు తమరేడియో సందేశంలో తెలిపారు.

ఒక నయా పరిమితి వరకు పిల్లలు అందరికీ ఉచిత విద్యయేగాక భోజన వసతిగూడ కల్పించుట ముఖ్యమని తాము అభిప్రాయపడుచున్నట్లు రాష్ట్రపతి తెలిపారు. ఉచితముగా పాఠశాల యూనిఫార్మ్‌ను, మధ్యాహ్న భోజనాన్ని యిచ్చుటకై మద్రాసు రాష్ట్రంలో ఆరంభించిన ఉద్యమ ఫలితంగా ఆ రాష్ట్రమందలి దాదాపు 3/4 వంతుల విద్యార్థులు నేడు ఉచిత మధ్యాహ్న భోజనము పొందుతున్నారని, ఈ విషయములో యితర రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైన మద్రాసు రాష్ట్రాన్ని అభినందిస్తున్నామని రాష్ట్రపతి తమ సందేశములో పేర్కొన్నారు.

"మనందరి భవిష్యత్స్వప్నాలకు మానవ శ్రేయస్సుకు ఆధారభూతులైన పిల్లలను అభివృద్ధి చేయుటలో ప్రతి ఒక్కరూ కుమ్మాలం చూపుతున్నారు. వారికిమనం యేమి చేశాం, ముందుయేమిచేయతలపెట్టాం అని యోచించుట నాకు మిక్కిలి సంతోషాన్నిస్తుంది" అని రాష్ట్రపతి అన్నారు.

రోజుకొకనౌకలో ఆహారధాన్యాలు

ఇక అమెరికానుండి రాగలవని బంకర్ వివరణ

బొంబాయి, నవం 13

వచ్చే నాలుగేండ్లలో అమెరికా నుండి భారతదేశం 170లక్షల టన్నుల బియ్యం, గోధుమ పొందేటట్లు ఉభయ దేశాలమధ్య ఒప్పందం కుదిరిన ఫలితంగానే ప్రస్తుతం తిండిగింజల ధరలు తగ్గినవని కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రి శ్రీ ఎస్.కె.పాటిల్ అన్నారు.

భారతదేశం తగినన్ని తిండిగింజలు పండినా ప్రజలలో భయాందోళనలున్నవని కొత్త ఒప్పందం క్రింద అమెరికా గోధుమను స్వీకరించడానికి ఏర్పాటయిన సభలో మాట్లాడుతూ ఆయనన్నారు.

భారతదేశంలోని అమెరికారాయబారి లాంఛనప్రాయంగా రెండు గోధుమసంచుల్ని అందజేస్తూ వచ్చే నాలుగేండ్లలోరోజుకొకనౌకచొప్పున అమెరికా ఆహారపదార్థాలు భారతదేశానికి సరఫరా కాగలవన్నారు.

క్రీడాకారుల సంక్షేమనిధి

ఉయ్యగ్రస్తులైన క్రీడాకారునికి రు. 100 యివ్వ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 13

1928లోప్యారిస్‌లో జరిగిన ఒలింపిక్ పోటీలందు పాల్గొన్న రాష్ట్ర క్రీడాకారుడు శ్రీ రామారావునకు క్రీడాకారుల సంక్షేమ సంఘ పాలక వర్గ సమావేశము నిన్న యిచట జరిగినపుడు రు. 100 యివ్వ నిర్ణయించబడింది. శ్రీ రామారావు తయ రోగమునకు గురియైనాడు. అతని వయస్సు 57 సంవత్సరాలు. రాష్ట్రమందు దాదాపు 100 మంది ప్రసిద్ధ క్రీడాకారులు దీన స్థితిలో జీవితాలు గడుపుచున్నారని, అట్టివారికి ఆంధ్రప్రదేశ్ క్రీడా సంఘం రొక్క రూపంలో సహాయపడాలని సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. జీలాని కోరాడు.

అఖిల భారత చేనేత సమావేశాలు

హైదరాబాద్, నవం 13

ఢిల్లీలో జరుగనున్న అఖిల భారత చేనేత సమావేశములందు పాల్గొనుటకు హైదరాబాద్ చేనేత కార్మికుల కేంద్ర సహకార సంఘం సంఘాధ్యక్షులు శ్రీ విఠల్‌రావు పావర్ నేతృత్వం నిశ్చయించింది. రాష్ట్రంనుండి శ్రీ సోమన్న, శ్రీ ప్రగడ కోటయ్య గూడ పాల్గొనగలరని తెలియచున్నది.

నవంబర్ 21 న ప్రారంభమై 8 రోజులపాటు జరుగు యీ సమావేశాల్లో తృతీయ ప్రణాళికా కాలమందు చేనేతకై ప్రత్యేకించబడ్డ మొత్తాలను పరిశీలించి కోటాను పెంచమని కేంద్రాన్ని అభ్యర్థిస్తారని తెలియచున్నది. పై సమావేశాలలో పాల్గొనుటకై శ్రీ పావర్ నవంబర్ 18 యిచటినుండి బయలు దేరుతారట.

బాలల దినోత్సవానికి 4571 పాఠశాలలు

న్యూఢిల్లీ, నవంబర్ 18

ఈ సంవత్సరం బాలల దినోత్సవ సందర్భంగా సమాజాభివృద్ధి ఖండాలలోని ప్రజలు 4571 పాఠశాలలు నడుపుతున్నారు మైసూర్‌లో 1903 బిహార్‌లో 1707 రాజస్థాన్‌లో 45 పాఠశాలలు నిర్మింపబడినవి

ప్రస్తుత బోధనాభాషనుమార్చడం సాధ్యంకాదు

దక్షిణ భారత వైస్‌ఛాన్సలర్ల స్పష్టీకరణ

మద్రాస్, నవంబర్ 18

ప్రస్తుతం విశ్వవిద్యాలయాలలో బోధనా భాషనుమార్చుట సాధ్యంకాదని ఇంగ్లీషు తో ఉన్నతస్థాయిని నిలుపుట చాలా ముఖ్యమని దక్షిణ భారత విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లు తమ అభిప్రాయము వెలిబుచ్చారు.

ఇచట జరుగుచున్న రెండురోజుల వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో బోధనా భాష మార్చబడినప్పటికీ చాలాకాలంవరకు విద్యార్థులు ఇంగ్లీషులో వ్రాయబడిన గ్రంథాలను చదువుటకు సౌకర్యం కలిగియుండుట చాలా ముఖ్యమని మే భాషలో బోధన జరుగునో ఆ భాషలోనే పరీక్షలు యుండాలని వారన్నారు.

దక్షిణదేశమునందలి విశ్వవిద్యాలయాల విషయాలను చర్చించిన యీ సమావేశంలో "విశ్వవిద్యాలయాలందలి బోధనా భాష పరీక్షలు" అను అంశాలపై గూడ చర్చ జరిగింది.

అన్నామలై, ఆంధ్ర, కర్నాటక, కేరళ, ఉస్మానియా, మద్రాస్, మైసూర్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లు యీ సమావేశంలో పాల్గొన్నారు.

"తగు దక్షణలు లేకుండ విశ్వవిద్యాలయాలలో బోధనా భాషను మార్చుట ఆలోచించకుండ చేయు ప్రయోగమవుతుంది. శాస్త్ర, సాంకేతిక, ప్రొఫెషనల్ విద్యలో తగు అధ్యాపకులు లేనపుడు త్వరపడి బోధనాభాష మార్చుట హానికరం. హ్యుమానిటీస్ మొదలగు వాటియందుగూడ తగిన ఆయత్తం లేకుండ ప్రాంతీయ భాషలో బోధించుటచే మేలుకన్న కీడే కొక్కువవుతుంది. బోధనా భాషను మార్చుటకు కళాశాలలను నిర్బంధపెట్టగూడదు. మార్పు చేయాలంటే మొదట కళాశాల సంసిద్ధతను తెలుసుకోవాలి. కళాశాల యిష్టపడితే హ్యుమానిటీస్‌లో కొన్ని ప్రత్యేక విషయాలను మాత్రమే మాతృభాషలో బోధించవచ్చు. అట్టి సందర్భంలో విద్యాస్థాయి పడిపోకుండ చూచు బాధ్యత విశ్వవిద్యాలయంపైనే యుంటుంది" అ సమావేశమునుండి చేయబడిన ఒక ప్రకటనలోయున్నది.

ఏదైనా కళాశాలకు బోధనాభాష మార్చునకై అనుమతి కావలసిన యీ క్రింది నిబంధనలు పూరించాల్సి వుంటుందనికూడ ప్రకటనలో పేర్కొనబడింది.

1. బోధించదలచిన భాషలో తగు గ్రంథాలు ఉండాలి.
2. ఆ గ్రంథాలు ఇంగ్లీషు గ్రంథములకు తీసిపోరాదు.
3. గ్రంథాలందు విషయమునకు సంబంధించిన అనునాతన అంశాలు ఉండాలి.
4. ఆయా విషయములందు ప్రవేశము గలిగిన భాషా పండితులచే రచింపబడిన గ్రంథాలను మాత్రమే వాడాలి.
5. ఆచార్యులు ప్రాంతీయభాషలో బోధించుటకు అర్హులైయుండాలి.
6. ఏ ప్రాంతీయ భాషలో బోధన జరుగునో అట్టి భాషయందు ప్రచురింపబడిన గ్రంథాలు మూడేండ్ల డిగ్రీ కోర్సు ఆరంభమునకే లభ్యమవుటట్లు చేయాలి.
7. పరీక్షలలో అందరికీ ఒకేవిధమైన ప్రశ్నపత్రాలివ్వాలి. పత్రాలు ఇంగ్లీషులో నున్నప్పటికీ, వాటి ప్రాంతీయ భాషా ప్రతులు విద్యార్థులకివ్వాలి.

మున్సిఫ్ మేజిస్ట్రేట్

వరంగల్ వ్రాయుచున్నారు: చాలా దినములనుండి డాక్టర్ బుఖ్మాన్ గారిని నేను ఎరుగుదును. వీరి అర్జములనే వాడుట గాక మహాబూబునగరంలో ఒక పారి నా కన్నులు అవస్థ ఉండుటవల్ల వీరు సూచించిన ఔషధమునువాడి బాధానివారణ పొందితిని. వారు తమ పేషంట్లతో చాలా దయగా మెలుగుదురు. హైద్రాబాదీయులు యెవరును వీరిని యెరుగనివారు లేరు. వీరి నూతన ఆప్టికల్ రూం జనరల్ ఆస్పిటియన్, నిజాంపాహి రోడ్‌లో గలదు. దీనికి ఇదేపాటి ప్రతివారు వీరి సేవ పొంది లాభ పడుదురని ఆశిస్తున్నాను.

సం॥ శ్రీ దౌలత్‌ఖాన్,
22-10-57.

మత విద్వేషాలు రెచ్చగొట్టి కక్షలను పెంచారు

ఇత్తెహాదుల్ ముసల్మీన్ కార్యదర్శి, సదాఖత్ సంపాదకునిపై ప్రభుత్వ ఫిర్యాదు

హైద్రాబాద్, నవం 13

వివిధమతాల, వర్గాలమధ్య శత్రుత్వ, విద్వేష భావాలను రెచ్చగొట్టారని మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ కార్యదర్శి ఖాజానిజాముద్దీన్, స్థానిక దినపత్రిక సదాఖత్ సంపాదకులు శ్రీ వహీదుల్ హసన్‌పై భారత నేర చట్టం 153 (ఎ) సెక్షన్ క్రింద రాష్ట్ర ప్రభుత్వంచే తేలిసిన ఫిర్యాదును నిన్న ఒక నగర న్యాయమూర్తి అనుమతించాడు.

గత జూన్ మాసంలో మెదక్ జిల్లా కోహీర్‌వందు జరిగిన అల్లరుల విషయంలో నిజాముద్దీన్ ఒక వర్గిక టన చేయగా శ్రీ వహీదుల్ హసన్ పత్రికలో అచ్చువేశాడని నేరమారోపించబడింది.

కోహీర్‌లో కారూన్ సందర్భంగా జరిగిన ఊరేగింపు జుమ్మామసీదు సమీపమునకు రాగానే వర్గ అల్లరి ప్రారంభమైనట్లుపై ఫిర్యాదులో పేర్కొనైనది.

ప్రభుత్వ నిష్పాక్షిక విచారణ జరుపు ప్రయత్నము చేయుచుండగానే నిజాముద్దీన్‌పై అల్లరులను గూర్చి ఒక నివేదిక ప్రభుత్వమునకు సమర్పించుటేగాక దాని ఒక ప్రతిని వహీదుల్ హసన్‌కు అంపగా అతడు జూన్ 18న సదాఖత్‌లో ప్రచురించాడు.

ఆర్యసమాజస్తులు మొదటనే సిద్ధపరచుకున్న పథకం ప్రకారం ముస్లిం వారి గృహాలపై దాడి జరిపారనీ జుమ్మా మసీదుపై రాళ్ళవర్షం కురిపించి భవనమునకు నష్టం కలిగించుటేగాక పవిత్ర ఖురాన్‌ను, అహదీస్‌ను తగులబెట్టారనీ, ముస్లిములు దేనినైనా సహిస్తారుగాని మత గ్రంథమును కించపరచుట సహించరనీ, ముస్లింలందరూ ఎచటవున్నా ఒకటేననీ, కోహీర్‌లో ముస్లిం మతస్తులకు తలదాచుకొనుటకే చోటులేదనీ, అందరూ వేరే పట్లకు తరలిపోతున్నారనీ, కోహీర్ ముస్లిములకు యిది విపత్కర సమయమనీ సదాఖత్‌లో ప్రచురించినందున ప్రభుత్వం యీ ఫిర్యాదు చేసింది.

పై విషయాలన్నీ అసత్యాలు- హిందువులే నష్టకష్టాలు పాలయ్యారు. పత్రికలో విషయాలను ప్రకటించి కోపావేశం కలిగించుటే ముద్దాయిల ముఖ్యోద్దేశం. పైపెచ్చు కోహీర్ అల్లర్లు తెలంగాణ ప్రాంతంలో సంచలనాన్ని కలిగించిన సమయంలో ఆ విషయాలు పత్రికలో ప్రకటించి విద్వేషాల రెచ్చగొట్టుటలే మత సంబంధ యుద్ధం ప్రారంభమయ్యేసూచన లగుపించాయని గూడ పైఫిర్యాదులో నుంది.

టేప్ రికార్డుతో భాషా శ్యసనం

లండన్, నవం 13

లండన్ అంతర్జాతీయ పెట్రోలియం కంపెనీ శిక్షణ విభాగం చే భాషా బోధనలందు సహాయపడు అధునాతన విద్యుచ్ఛక్తి పరికరం అభివృద్ధి చేయబడింది. విదేశాలలో ఉద్యోగాలు చేయనున్న వారికై యీ శిక్షణ ఉద్దేశించబడినది. తమ నిశ్శబ్ద గదులందు కూర్చును విద్యార్థులు ఒక టేప్ రికార్డర్, మైక్రోఫోను, టెలియంత్ర, ఆఫీసు టైప్‌తో గూడిన స్పీకర్- రిసీవర్‌ను కలిగియుంటారు. అభ్యాసములు టేప్‌పై రికార్డు అగును. తరగతిలోని యితర విద్యార్థులకు అసౌకర్యం కలిగించకుండా బోధకుడు కావలసిన విద్యార్థితో మాట్లాడవచ్చు. విద్యార్థుల ఉత్తర్వులుగూడ టేప్‌పై గ్రహించబడి చర్చసందర్భంలో బోధకుడు విమర్శతో గూడిన సవరణలు చేయ వీలుంటుంది. తరగతిలో విదేశీ పదోచ్చారణ చేయుటకు జడియు విద్యార్థులకు యీ పద్ధతి లాభకరంగా యుండగలదు.

శిశుసంక్షేమం- జాతీయ బాధ్యత

శిశుసంక్షేమం యీనాడు వారి తలిదండ్రులు. కుటుంబ సభ్యుల ప్రత్యేక బాధ్యతగాక జాతీయ బాధ్యతగా పరిగణించింది. అంతేగాదు దేశ పురోభివృద్ధి కార్యక్రమంలో అదొక భాగం.

నేడు నవంబరు 14 బాలలదినం. బాలల భౌతిక, మానసిక పురోభివృద్ధిపట్ల మన బాధ్యతలను జ్ఞాపకం చేసుకోవాలి. ప్రపంచ భవిష్యత్తు రేపటిపౌరులు కాబోయే బాలలమీద ఆధారపడి వుంటుంది.

అన్నిదేశాల బాలలమధ్య సామరస్య సద్భావాల పెంపుదలకూ, శిశుసంక్షేమ కలాపాల సమీక్షకూ బాలల దినోత్సవం ప్రపంచ మంతటా 1956 నుంచి ఏటేటా నిర్వహించబడుతున్నది.

భారత దేశములో ముఖ్యముగా గ్రామ ప్రాంతాలలో నెలకొల్పబడిన పాఠశాల విద్యార్థుల ఉద్యానాలు ఆటస్థలాలు; ఆరోగ్య కేంద్రాలు, గ్రంథాలయాలు- వినోద కేంద్రాలూ; వర్తమాన భవిష్యత్ బాలల సంక్షేమం పట్ల మన శ్రద్ధాసక్తులకు నిదర్శనాలు.

స్వచ్ఛంద సంస్థలు బాలల సంక్షేమ కృషిని విశేషంగా నిర్వహిస్తున్నాయి 1925లో నెలకొల్పబడిన భారత శిశుసంక్షేమమండలి దేశంలో శిశుసంక్షేమ ఉద్యమానికి ప్రధానసాధనముగా అభివృద్ధిచెందింది. శిశుసంక్షేమకృషిని నిర్వహిస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థల మధ్య సత్సంబంధాలను పెంపొందించి పంచవర్ష ప్రణాళికలలో చేర్చిన శిశుసంక్షేమ భారీ కార్యక్రమాలను సమన్వయపరుస్తూ, ఆ మండలి ప్రశంసనీయమయిన సేవచేస్తున్నది.

1953లో నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ విస్తృత పరిధిలో శిశుసంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఆ సంస్థ గ్రామప్రాంతాలలో సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులను నెలకొల్పింది. శిశుసంక్షేమం ఆ కార్యక్రమాలలోని ముఖ్యాంశం. శిశుసంక్షేమకృషినినిర్వహిస్తున్నస్వచ్ఛంద సంస్థలకు ఆ కేంద్ర సంస్థ గ్రాంటులను మంజూరు చేస్తున్నది.

శిశుసంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో సహాయపడడానికి కేంద్ర ప్రభుత్వం తాలూకు సంస్థలు కలిసికట్టుగా ఒకేపద్ధతిలో పనిచేసేటట్టు చూడడానికి మంత్రిమండలి కార్యదర్శి కార్యాలయంలో ఒక సమన్వయ సంఘం ఏర్పాటు చేయబడింది.

విద్య- ఆరోగ్యం

సంస్థలద్వారా జరిగేకృషి యెంత ముఖ్యమో, ఆరోగ్య, విద్యా విషయాలలో అదనపుసౌకర్యాలు, ప్రజల జీవన వ్యయ ప్రమాణాల పెంపుదల శిశుసంక్షేమ కృషికి అంతే ముఖ్యమయినవి.

విద్య సంగతి తీసుకోండి. ఈనాడు ప్రతి 10 మందిలోనూ 8 గురుబాలలు పాఠశాలలకు వెడుతున్నారు. వచ్చే ఐదేండ్లలో అంటే తృతీయ ప్రణాళికా కాలంలో 6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల వారందరికీ పాఠశాలా సౌకర్యాలు కల్పించడానికి లక్షించబడింది. అంతకు పై వయోవర్గాలవారికి విద్యాసౌకర్యాలు పెంపొందించడానికికూడా కృషి జరుగుతుంది. ఆరోగ్య రంగంలో కూడా ప్రణాళికబద్ధమయిన కృషి జరుగుతున్నది. ఈనాడు జన్మిస్తున్న 100 మంది పాపలలోనూ 90 మంది పెరిగి పెద్దవారవుతున్నారు. బాలలను పొట్టపెట్టుకునే మశూచి, మలేరియా వ్యాధులు అదుపులోకి తేబడ్డాయి. మలేరియా నిర్మూలనకు కృషి ప్రారంభమైంది. మలేరియా వచ్చిన పిల్లలకు వచ్చే ప్లీహ సంబంధమయిన వ్యాధులు బాగా తగ్గినాయి. పిల్లలకు చిన్నవయసులోనే టి. బి. వ్యాధి నుంచి రక్షణ కల్పించడానికి బి. సి. జి. టీకాల ఉద్యమం మూకుమ్మడిగా అమలుజరుపుతున్నారు.

పోషకశక్తిని పెంపొందించడానికి ప్రత్యేకశ్రద్ధ తీసుకోబడుతున్నది. దేశములోని అనేక ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలలో వివిధ కార్యక్రమాలక్రింద ఉచితంగా పాలపంపిణీ జరుగుతున్నది. కొన్నిచోట్ల ఉచిత మధ్యాహ్న భోజనాల కూడా యేర్పాటుచెస్తున్నారు.

వ్యాయామవిద్య, క్రీడలకుప్రత్యేక ప్రాముఖ్యమివ్వబడుతున్నది. జాతీయ క్రీమశిక్షణా పథకం వంటి కార్యక్రమాలద్వారా అనేక వేలమందిబాలల ఆరోగ్యం అభివృద్ధి చెందడమే కాక క్రీమశిక్షణాపద్ధతిలో వ్యవహరించడం కూడా అలవరుచుకుంటున్నారు.

శిశువుల రక్షణకు అనేకరాష్ట్రాలు ప్రత్యేక చట్టాలను చేశాయి. బాలావరాధుల సంస్కరణకూ, అనాథ బాలలు నిర్లక్ష్యం చేయబడిన బాలల రక్షణకూ ఆ చట్టాలు సౌకర్యాలను కల్పిస్తున్నాయి. అట్టిసమస్యల పరిష్కారానికి అధికార అనధికార సంస్థలు దేశమంతటా పనిచేస్తున్నాయి.

నేటిబాలలు రేపటి పౌరులు. శక్తిమంతమయిన జాతినీ, సుఖితమయిన ప్రపంచాన్ని నిర్మించాలంటే బాలల సంక్షేమం అత్యవసరం.

నల్లగొండనుండి లోక సభకు ఉపఎన్నిక

19, 20 తేదీలలో పోలింగ్

హైద్రాబాద్, నవం 13

నల్గొండ పార్లమెంటు నియోజక వర్గంనుండి లోక్‌సభ రిజర్వుడ్ స్థానమునకు జరుగు ఉపఎన్నికకై 19, 20 నవంబర్ ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు పోలింగ్ జరుగుతుంది. పైరిజర్వుడ్ స్థాన నియోజక వర్గంలో మహబూబ్‌నగర్ జిల్లాయందలి కల్వకుర్తి, నల్గొండ జిల్లాయందలి సూర్యాపేట, రామన్నపేట, భోన్‌గిర్, ఆలేర్, చిన్నకొండూర్, నల్గొండ, నకిరేకల్, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ తాలూకాలున్నవి.

శ్రీ డి. రాజయ్య (కాంగ్రెస్) మరణమువల్ల జరుగుచున్న పై ఉపఎన్నికలో శ్రీ వి. కాశీరాం (కాంగ్రెస్), శ్రీ ఎమ్. పెద్దయ్య (స్వతంత్ర) పోటీ చేయుచున్నారు.

ప్రసిద్ధ జేబుదొంగకు 3 నెలల శిక్ష

హైద్రాబాద్, నవంబర్ 18

ఆంధ్రప్రదేశ్ సి. ఐ. డి. పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వెంకటేశ్వర్లు జేబును కత్తిరించిన జి. వెంకటేశ్వరరావు అను ప్రసిద్ధ జేబుదొంగకు 4వ నగర మేజిస్ట్రేట్ శ్రీ రంగారెడ్డి 3 మాసాల కఠినశిక్ష విధించారు.

కోఠీ బస్ స్టాండులో 4 రోజుల క్రితం సూపరింటెండెంట్ జేబునుండి రు. 180 కొట్టివేసిన పైజేబుదొంగ మొన్న సుల్తాన్‌బజారులో యింకో వ్యక్తి జేబుదోయుటకు యత్నించి సుల్తాన్‌బజార్ పోలీసులచే పట్టబడి విచారణ సందర్భంలో సూపరింటెండెంట్ జేబును గూడ దోచినట్టు తెలియజేశాడు. అతడు బసచేసిన హోటల్‌నుండి రు. 80 పోలీస్ వశపర్చుకుంది.

రాష్ట్రవార్తలు

కరీంనగరం

కరీంనగరం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అభివృద్ధి బ్లాకులలోని హెల్త్ ఇన్‌స్పెక్టర్ల సమావేశం నవంబర్ 5, 6 తేదీలలో జరిగింది. ప్రజారోగ్యశాఖ వరంగల్ ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ అబుగయాసుద్దీన్ అధ్యక్షత వహించారు.

ప్రజారోగ్య సేవల్ని సమర్థవంతం చేయడానికి మార్గాల్ని గురించిచర్చించారు.

అధమం ఒక గ్రామాన్నయినా ఆదర్శ ఆరోగ్య గ్రామంగా రూపొందించాలని నిర్ణయించబడింది.

ఖమ్మం

ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు తల్లంపాడు గ్రామ పాఠశాలలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యానికి పూర్వంఉన్న ఉత్సాహం ప్రజలలో యిప్పుడు కనిపించడం లేదన్నారు. నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరపడానికి ప్రజలలో ఐక్యత, సహకారభావం అవసరమన్నారు.

డి.సి.సి కార్యదర్శి హీరాలాల్ మోరియా కూడ ప్రసంగించారు. హెడ్ మాస్టర్ పాఠశాల నివేదికను చదివారు.

ఏలూరు

అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘ కార్యవర్గం సి. ఆర్. రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షతను సమావేశమై అదనపు ఖర్చుకై తమ 25 శాతము జీతాలను యిచ్చి రాష్ట్రములోని అనుబంధ కళాశాలల అధ్యాపక, యితర సిబ్బందికి విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ స్కేల్సును అమలు జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సంవత్సరం నుండి ఆ స్కేల్సు అమలు జరిపితే మినహా వారికి తృతీయ ప్రణాళిక ప్రయోజనాలు లభ్యముకావని పేర్కొనబడింది.

అందమైన అమాయకత్వం

అమెరికా ప్రెసిడెంటు పదవికి ఎన్నికైన
జాన్ ఎఫ్. కెనెడి

అమెరికన్ ప్రెసిడెంట్ ఎన్నికలలో గెలుపొందిన డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి శ్రీ జాన్ ఎఫ్. కెనెడి అధ్యక్షపదవి అధిష్ఠించిన కడు పిన్న వయస్కులలో ఒకరు. వీరి వయస్సు 43 సంవత్సరాలు.

శ్రీ కెనెడి మేసచుసెట్స్ రాష్ట్రం నుంచి ఎన్నికయిన సెనెటర్ ఆయన 1956లో వైస్ ప్రెసిడెంటుపదవికోసం డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీచేసి ఓడిపోయారు.

ఆయన 1960 కన్వెన్షనులో ప్రెసిడెంటు పదవికి డెమొక్రాటికు పార్టీ అభ్యర్థికావటము తథ్యమేనని అప్పటి నుంచి అంతా భావిస్తున్నారు. ఆయనకు విదేశాంగ వ్యవహారాలు, కార్మిక వ్యవహారాలపట్ల ప్రగాఢమయినఆసక్తి. ఈ రంగాలలో జరిగే శాసనాలమీద ఈయన పలుకుబడి బాగా వినబడుతుంది. వ్యక్తిగతంగా చాల సహృదయుడని ప్రతీతి.

ఆయన అమెరికా జాతీయ, రాజకీయ ప్రముఖులలో ఒకరని1956లోజరిగిన డెమొక్రాటికుపార్టీ సమావేశంవల్ల దేశమంతటికి తెలిసింది. అయితే ఆయన మేసచుసెట్సు రాష్ట్రం నుంచి ఎన్నికయిన కాంగ్రెసు సభ్యుడుగా వాషింగ్‌టన్‌లో పది సంవత్సరాల పూర్వంనుంచి ప్రఖ్యాతి చెందారు. కాంగ్రెసులో ప్రతినిధుల సభా సభ్యుడుగా 1946లో మొట్టమొదట శ్రీ కెనెడి ఎన్నుకోబడ్డారు. అప్పుడాయన వయస్సు 29 సంవత్సరాలు. తన 35వ ఏట అమెరికను సెనేటుకు పోటీచేసి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, పేరు ప్రతిష్ఠలు సంపాదించిన హెన్రీ కాబట్ లాడ్జిని ఓడించారు.

కెనెడి తలిదండ్రులకు తొమ్మండుగురు పిల్లలు. 1917 మే 29న బ్రూక్లయిన్‌లో జన్మించారు. ఆయనతండ్రి పేరు జోసెఫ్ కెనెడి. ఆయన మంచి వ్యాపారస్తుడు. 1937 నుంచి 1940 వరకు బ్రిటనులో ఆయన అమెరికా రాయబారి. జోసెఫ్ కెనెడి తాత పేరు జాన్ ఫిట్జిస్ కెన్నెడీలు. ఈయన అమెరికా కాంగ్రెసు సభ్యుడుగా బాస్టన్ నగరం మేయరుగా పనిచేసిన వారు.

తండ్రితాతలు రాజకీయ వేత్తలు కనుక, ఈయన చిన్నవయస్సు నుంచీ కూడా రాజకీయాలలో విజయం పొందడంలో ఆశ్చర్యం లేదు. కెనెడిసోదర సోదరీమణులకు చిన్నప్పటినుంచీ మీరు గొప్పవారు కావాలంటూ తల్లిదండ్రులు బోధచేసేవారు.

జాన్ కెనెడి తన శక్తి సామర్థ్యాలన్నిగూటిని ప్రజాసేవకోసం వినియోగిస్తూ రాజకీయ ప్రతిష్ఠ పొందారు. పండితుడుగా, జర్నలిస్టుగా కూడా ఇంతగానూ విఖ్యాతి చెందారు. 1947 లో హార్వర్డు యూనివర్సిటీలోచక్కని మార్కులతో పట్టాపొంది, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివారు.

1941 సెప్టెంబర్ లో ఆయన అమెరికన్ నౌకాదళంలో చేరారు.

1941- 45 మధ్య ఆయన నైరుతి పసిఫిక్ సముద్రంలో పెట్రోల్ టార్పెడో బోట్ కమాండరుగా పనిచేశారు. సాలమన్ దీవులయుద్ధంలో ఆయన ఉన్నబోటు ముంచివేయబడింది. దానిలో ఆయన ఆత్మరక్షణ చేసుకొనడం మాత్రమేగాక, మరొక ముగ్గురు సైనికుల ప్రాణాలనుకూడా కాపాడారు. వారిలో ఒకనిని నీటిలో అనేకమైళ్ళు తోసుకుంటూ తీసుకువచ్చారంటారు. యింతటి వీరోచితకార్యం చేసినందుకు ఆయనకు అమెరికా నౌకాదళం పతకాన్ని బహూకరించారు. ఆయన గాయపడ్డందుకు పర్పుల్ హార్టు అనే పతకాన్ని ఇచ్చారు. ఈ గాయాలను మాన్పుకొనటంకోసం కెనెడి చాలకాలం ఒకసైనిక వైద్యాలయంలో ఉండి 1945లో బయటకువచ్చారు.

యుద్ధానంతరం కెనెడి ఇంటర్నేషనల్ న్యూస్ సర్వీస్ విలేఖరిగా పనిచేస్తూ 1945లో ఐక్యరాజ్యసమితి రూపమిచ్చిన సాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం వార్తలను పంపుతుండే వారు. 1945లో బ్రిటిష్ ఎన్నికలను. అదే సంవత్సరములో పోట్సడం సమావేశ వార్తలను పంపేవారు.

అమెరికా జూనియర్ చేంబర్ ఆఫ్ కామర్సు సమితివారు1949లో ఎన్నికచేసిన పదిమంది అమోఘ శక్తి సంపన్నులలో ఆయనొకరు.

కెనెడి తనతండ్రి బ్రిటనుకు రాయబారిగా ఉన్నరోజులలో "వైఇంగ్లండ్ స్లెప్ట్" అనే గ్రంథం రచించారు. రాజకీయాలలో అద్భుత సాహసాన్ని ప్రదర్శించినవారి చరిత్రలుగల గ్రంథం ఇది. 1954లో ఆయన ఒక ఆపరేషన్ నుంచి కోలుకొంటున్న రోజులలో దీనిని రచించారు. దరిమిలా ఈ గ్రంథానికి పులిట్జర్ బహుమానమిచ్చారు. అమెరికాలో రెండ్లు ఇది అత్యుత్తమ సారస్వత బహుమానం. దీనిలో ఎనమండుగురి అతి సాహసోపేతులయిన అమెరికన్ గాఢులున్నాయి. ఈ సెనేటరుతమపార్టీలసూత్రాలకొనసంగాని, తమ నియోజక వర్గాల ప్రయోజనములకోసంగాని శాకుండా తమ విశ్వాసానుసారంగా కృషిచేసి తమజీవితాలను త్యాగము చేశారు. వారిలో కొందరు హతమయ్యారు.

కెనెడి సయితం అనేక సందర్భాలలో వారిలాగే అత్యంత స్వేచ్ఛతో ప్రవర్తించి జాతీయ ప్రయోజనముకోసం మాత్రమే పనిచేశారు.

1959 సంవత్సరారంభంలో కెనెడి సెనేటులో ఇండియాగురించి ఒక తీర్మానం ప్రతిపాదించి, ఇండియా ఆర్థికాభివృద్ధిపట్ల తనఆసక్తి వెల్లడించి ఉన్నారు. ఆతీర్మానంలో భారతఅవసరాల గురించి ప్రచారం చేయటానికి ఒక బహుళార్థ ఆర్థికసంస్థ నిర్మాణం కావాలని ప్రతిపాదిస్తూ, భారత ఆర్థికాభివృద్ధికి బాగా తోడ్పడగలఉమ్మడి మార్గాలను సిఫార్సుచేశారు.

ఆ సందర్భంలో కెనెడి పాశ్చాత్య దేశాలనుంచి భారత దేశానికి దీర్ఘకాలిక సహాయం కొనసాగాలని ఉద్ఘాటిస్తూ ఇట్లా అన్నారు. "స్వల్పకాలిక సహాయం నెరపటానికి ప్రయత్నించినట్లయితే, ఇండియా బృహత్తర అభివృద్ధిప్రణాళికలు మధ్యలోనే ఆగిపోవలని వస్తుంది".

తర్వాత ఆతీర్మానములో ఆఫ్‌గానిస్థాన్, బర్మా, సీలోన్, నేపాల్, పాకిస్తాన్‌లనుకూడా పాల్గొనజేయటం ద్వారా "మధ్యాసియా దేశాల ఆర్థికాభివృద్ధిపట్ల స్వేచ్ఛా ప్రపంచపు ఆసక్తిని ప్రదర్శించడము జరిగింది. ఆ దేశాల ప్రజల జీవన ప్రమాణాలు సత్వరంగా అభివృద్ధి పొందవలసిన ఆవశ్యకతను ఈ తీర్మానం పొక్కి వక్కాణించింది.

డెమొక్రాటికుపార్టీ అభ్యర్థిత్వానికి కెనెడి పోటీచేసినప్పుడు తన ప్రచారంలో విదేశాంగ విధానపు సలహాదారులలో ఒకరుగా భారతదేశంలో అమెరికా రాయబారిగా పనిచేసిన చెస్టర్ బౌల్స్‌ను నియమించుకోటం ద్వారా ఇండియాపట్ల కెనెడి ఆసక్తి మరొకసారి వ్యక్తమైంది. లాస్ ఏంజిలిస్ డెమొక్రాటిక్ పార్టీ కన్వెన్షన్‌లో ఆమోదించబడిన ఎన్నికల ప్రణాళికలో మధ్యాసియా దేశాలకు ఆర్థిక సహాయం నెరపటానికి ప్రెసిడెంటు అభ్యర్థి హామీఇచ్చారు.

ఎన్నికలప్రణాళికలో ఇట్లావున్నది; భారతపాకిస్తాన్ దేశాలు విభిన్నవాతావరణాలలో నిరక్షరాస్యత, దారిద్ర్యం, అనారోగ్యం వంటి తమ పురాతన సమస్యలను పరిష్కరించుకొనడం స్వేచ్ఛా ప్రజాశక్తికి అగ్ని పరీక్ష వంటిదని మేము గుర్తిస్తున్నాము- అట్టిసమస్యల పరిష్కారానికి మేము సత్వర విధానాలతో పోరాడతాము.

కెనెడి తన ఎన్నికల కార్యక్రమంలో భారత తదితర వర్ధమాన దేశాలకు యితోధిక సహాయం చేయాలని వక్కాణించారు- గత సంవత్సరం అమెరికాలో భారత- అమెరికన్ నిపుణులు జరిపిన ఒకసమావేశంలో కెనెడి ప్రసంగిస్తూ; "మానవనివులను, వ్యక్తిస్వేచ్ఛలకు అనుగుణంగా భారతదేశం తనవిధానాలను రూపొందించుకొని అమలుజరుపుకొంటున్నది" అన్నారు.

కెనెడి పుట్టుకతోనే శ్రీ మంచు డైనప్పటికీ నిరాడంబరంగా జీవిస్తారు. ఆయన సనభార్య జాక్విన్ లైన్ ఏకైకపుత్రికలతో వాషింగ్‌టన్ శివార్లలో ఒకసామాన్య గృహములో ఉంటున్నారు.

లిండన్ బి. జాన్సన్

(వైస్ ప్రెసిడెంట్ పదవికి ఎన్నికయిన అభ్యర్థి)

శ్రీ లిండన్ బెయిన్సు జాన్సన్ నవంబరు 8న జరిగిన అమెరికన్ ఎన్నికలో డెమొక్రాటికు పార్టీ అభ్యర్థిగా వైస్ ప్రెసిడెంటు పదవికి ఎన్నికయినారు.

శ్రీ జాన్సన్ టెక్సాస్ రాష్ట్రం నుంచి ఎన్నికయిన సీనియర్ సెనెటర్- ఈయన సెనేటుసభలో డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు- పార్టీ పాలసీ కమిటీకి, సెనేటు ఏరోనాటికల్, అంతరిక్షశాస్త్ర సంస్థానికి ప్రిపేర్డునెస్ ఇన్వెస్టిగేటింగ్ కమిటీకి చైర్మన్ పదవులు నిర్వహిస్తున్నారు- పద్దుల సంఘం, సైనిక దళాల సంఘములో సభ్యుడుకూడా-

ఈయన వయస్సు 51సంవత్సరాలు సెనేటుకు ఈయన ఎన్నిక 3 పర్యాయాలు రెండవసారే అయినప్పటికీ శీఘ్ర కాలములోనే జాతీయనాయకత్వపుపాయి అందుకోగలిగారు-

సెనేటర్ జాన్సన్ 1958 నుంచి సెనేటులో డెమొక్రాటిక్ పార్టీనాయకుడు ఈ పదవికి తొలిసారిగా ఈయన్ను ఎన్నుకొన్నప్పుడు జాన్సన్ వయసు 44 సంవత్సరాలు మాత్రమే. ఆ తరగతికి ఏ పార్టీ కూడా ఇంత తక్కువ వయసుగల వారిని ఈపదవికి ఎన్నుకోవటం జరగలేదు. యువకుడు, అనుభవం తక్కువ అయినప్పటికీ ఈ పదవిలో రాణించటానికి శ్రీ జాన్సన్‌కు అట్టేకాలం పట్టలేదు. వ్యవహారాలను చాకచక్యంగానిర్వహించటంలో తోటి సభ్యులను ఒప్పించటంలో మెప్పించటంలో ఆయన కృతకృత్యుడైనాడు. ఎడతెగని చర్చలతో కాలంవృథాకాకుండా, సభ్యుల మన్ననలతో శాసనాలు జరిగిపోనుంటవి- ఉభయ పార్టీలలోని ఆయా సెనేటర్లు ఏ అంశంపైన ఏ విధంగా వోటు చేస్తారో తెలుసుకొని, అందరు అనుకూలంగా జాన్సన్ పనులను కొనసాగిస్తుండేవారు.

"శాసన నిర్మాణంలో జాన్సన్ అద్వితీయమైన తెలివితేటలు గల వ్యక్తి" అని ఇటీవలనే రిపబ్లికన్ సెనేటరు ఒకరు ప్రశంసించారు.

శ్రీ జాన్సన్ టెక్సాస్ రాష్ట్రం నుంచి ఎన్నికయిన సీనియర్ సెనెటర్- ఈయన సెనేటుసభలో డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు- పార్టీ పాలసీ కమిటీకి, సెనేటు ఏరోనాటికల్, అంతరిక్షశాస్త్ర సంస్థానికి ఇన్వెస్టిగేటింగ్ కమిటీకి చైర్మన్ పదవులు నిర్వహిస్తున్నారు- పద్దుల సంఘం, సైనిక దళాల సంఘములో సభ్యుడుకూడా-

ఈయన వయస్సు 51సంవత్సరాలు సెనేటుకు ఈయన ఎన్నిక 3 పర్యాయాలు రెండవసారే అయినప్పటికీ శీఘ్ర కాలములోనే జాతీయనాయకత్వపుపాయి అందుకోగలిగారు-

సెనేటర్ జాన్సన్ 1958 నుంచి సెనేటులో డెమొక్రాటిక్ పార్టీనాయకుడు ఈ పదవికి తొలిసారిగా ఈయన్ను ఎన్నుకొన్నప్పుడు జాన్సన్ వయసు 44 సంవత్సరాలు మాత్రమే. ఆ తరగతికి ఏ పార్టీ కూడా ఇంత తక్కువ వయసుగల వారిని ఈపదవికి ఎన్నుకోవటం జరగలేదు. యువకుడు, అనుభవం తక్కువ అయినప్పటికీ ఈ పదవిలో రాణించటానికి శ్రీ జాన్సన్‌కు అట్టేకాలం పట్టలేదు. వ్యవహారాలను చాకచక్యంగానిర్వహించటంలో తోటి సభ్యులను ఒప్పించటంలో మెప్పించటంలో ఆయన కృతకృత్యుడైనాడు. ఎడతెగని చర్చలతో కాలంవృథాకాకుండా, సభ్యుల మన్ననలతో శాసనాలు జరిగిపోనుంటవి- ఉభయ పార్టీలలోని ఆయా సెనేటర్లు ఏ అంశంపైన ఏ విధంగా వోటు చేస్తారో తెలుసుకొని, అందరు అనుకూలంగా జాన్సన్ పనులను కొనసాగిస్తుండేవారు.

"శాసన నిర్మాణంలో జాన్సన్ అద్వితీయమైన తెలివితేటలు గల వ్యక్తి" అని ఇటీవలనే రిపబ్లికన్ సెనేటరు ఒకరు ప్రశంసించారు.

రాష్ట్రమంతటా అధిక ఆహారోత్పత్తి సాధన

కనీఆశయంతోనే ప్రాజెక్టుల్ని ప్రారంభిస్తున్నామని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వివరణ

(మా.వి)

కర్నూలు, నవం 13

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని గ్రామాలలో అధిక ఆహారోత్పత్తి జరుగాలనే ఉద్దేశ్యంతోనే చిన్నచిన్న ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని గత 9 వ సంజామల ప్రాంతంలోని రామచంద్రుని పల్లి రిజర్వాయరుకు శంకుస్థాపన చేస్తూ పబ్లిక్ వర్కుస్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి, మంత్రులు మహాసభకు రాగానే గిద్దలూరు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ వి. వి. వాగిరెడ్డి, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకట్రామన్; హైదేసు డివిజన్ ఇంజనీరు శ్రీ పి. ఎతిరాజులు, పి. డబ్ల్యు. సూపరింటెండెంటు శ్రీ హసన్ అలీ; ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ తిమ్మరాజు, యింకా అధికారు, అనధికారులు ఘనమైన స్వాగతమిచ్చారు.

తర్వాత శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య(ఎం పి) స్వాగతమిచ్చారు. శ్రీ తిమ్మరాజు రిజర్వాయరు చరిత్రను నివేదించారు.

అటు పిమ్మట మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇలా అన్నారు.

"1948 నుండి ఈ చెరువు నిర్మాణానికై మీరు ప్రయత్నిస్తున్నట్లు నాకు తెలుసును. ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత మన రాష్ట్రంలో ప్రాజెక్టులను నిర్మించుకోవడమేగాక అధికారం వికేంద్రీకరణ వల్ల ప్రతి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసుకొనుచున్నాము"

ప్రారంభంలో సంజామల కా



మూడు సైజులలో దొరకుతుంది.

పెద్దది - 6 అణాలు
మధ్యరకం - 4 అణాలు
చిన్నది - 2 అణాలు

ధంతక్స్ B B సబ్బు
ఒకసారి తప్పకుండా ప్రయత్నించ తగినది.

ధంతక్ అండ్ కంపెనీ, బొంబాయి 54.
DC 502 Greens' Advtg.

గొప్పవేలం అమ్మకము

19-11-1960 శనివారం ఉ॥ 10-00 గం॥

హైకోర్టు నియామకము ప్రకారము రిసీవర్స్- కమ్ కమీషనర్స్ ఉత్తరువు ప్రకారము వేలం జరుపబడుచున్నది.
సుల్తాన్ జెహాన్ బేగం వైస్ జహీర్ యార్ జంగ్ సి. ఎస్. నెం. 7 of 1958.

సికింద్రాబాద్ మున్సిపల్ హద్దులలో రైల్వే లైన్ సమీపమున కోహి- మౌలాఅలీకి పోవు సిమెంటురోడ్డుపైన లాలాగూడవద్దగల కీర్తిశేషులైన నవాబ్ మొయినుద్దీన్ దౌలా బాగ్ వేలమునకు గలదు.

8 ఎకరముల భూమిలో 4 అందమైన సింగిల్ మరియు రెండంతస్తుల బంగ్లాలు, మంగుళూరు పెంకుతోగల ఒక యిల్లు దీనిలో మంచినీటి బావిగల దానిని ఒకేలాటుగా యెక్కువ పాటదారుపేరను మరియు బంగ్లాలకు ఎదురుగావున్న సిమెంటురోడ్డుపైన సుమారు 1 ఎకరపు భూమి ప్లాటున్నూ విడిగా వేలం వేయబడును.

వివరములకు సంప్రదించండి:

జె. మూసా & సన్స్
ఆక్షనీర్స్, దివాన్ దేవిడి, ఫోన్: 5111.

చలనచిత్రరంగములో నూతనాధ్యాయము ప్రారంభించిన
ఉత్తమ చిత్రము

కె. ఆసిఫ్స్

మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

ఒకేసారి విడుదల.

ప్యాలెస్ హైద్రాబాదు
నేడు 3 ఆటలు:
3-00, 6-30, 9-45 గం॥

ప్యారడైజ్ సికింద్రాబాదు
నేడు 2 ఆటలు
6-30, 9-45 గం॥

ప్యారడైజ్ టాకీసులో స్త్రీలకు ప్రత్యేక స్థలము.
మరియు నడచుతున్న కేంద్రములు:-
ఔరంగాబాద్, జాల్నా, నాందేడ్, లాతూర్, నిజామాబాద్, గుల్బర్గా, రాయ్‌చూర్.

(Bahar) —కెమినీ విడుదల.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-

ఒక పత్రిక వెల 7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువ కాలము చందా తీసుకోనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

కాంగ్రెసు-హరిజనులు-ఎన్నికల కమిటీ

హైదరాబాద్ నవం 18

శ్రీ నాగన్న గారు ఇట్లు వ్రాయుచున్నారు:

గాంధీజీ మార్గదర్శకత్వమున కాంగ్రెసు సంస్థ స్వరాజ్య సంపాదన విషయములో ఎనలేని కృషిచేసి నిర్మాణ కార్యక్రమము ద్వారా అశేష ప్రజానీకాన్ని ఆకర్షించి గత పద మూడేండ్లుగా అన్ని రాష్ట్రాలలో పరిపాలక పక్షంగా నుంటూ దేశాన్ని ముందుకు నడిపిస్తూన్న విషయం మన మెరుగుదుము. ప్రతి ఐదేండ్ల కొకసారి ప్రతి రాష్ట్రంలోను జనరల్ ఎన్నికలు జరుగును. భారత రాజ్యాంగచట్టము ననుసరించి హరిజనులకై ప్రజా ప్రతినిధుల సభలోని సభ్యత్వములకు కేటాయింపు ఉన్నది. ఈ సౌకర్యము మరి పదేండ్ల వరకు పొడిగిస్తూ ఇండియా పార్లమెంటు చట్టం చేసియున్నది. ప్రతిరాష్ట్రంలోను ఆయా నియోజకవర్గములకు పోటీచేయుటకై అభ్యర్థులను నియమించుటకై ఎన్నికలకమిటీని రాష్ట్ర కాంగ్రెసుకమిటీ సభ్యులు ఎన్నుకొందురు. దీనిలో పదవీకారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్రకాంగ్రెసుకమిటీ అధ్యక్షుడూ గాక సుమారు 9 గురు సభ్యులుందురు. ఆంధ్రప్రదేశ్ లో అట్లు ఎన్నికయ్యే సభ్యులు 9 గురు.

ఆయా నియోజకవర్గములలో రిజర్వుడు స్థానాలకు నియమితులు కావలసిన అభ్యర్థుల నిర్ణయము యీ ఎన్నికల కమిటీ సభ్యుల అభిమానానికి, దయా దాక్షిణ్యాలకు వదలుట కంటే ఆయా నియోజకవర్గములోని హరిజనుల అభిమతానికి అనువయిన అభ్యర్థినే నిర్ణయించుట ఉచితముకాగలదు. ఆ పద్ధతి యిది: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పంచాయతీబోర్డులకు చెందిన హరిజనసభ్యులంతానమావేళమై వారినుండి 4గురు అభ్యర్థులను ఎన్నుకుంటారు. ఈనలుగురు అభ్యర్థుల జాబితా (పేనలు) ను జిల్లాకాంగ్రెసు కమిటీ పరిశీలించి ఇందులో ముగ్గురు అభ్యర్థులను మాత్రమే తీసుకొని అట్టి పేనలును రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి పంపుతుంది. వీరుదానిలో తగినవారని తోచిన ఇద్దరిని నిర్ణయించి అట్టి పానలును కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపును. ఈ బోర్డువారు ఆ ఇద్దరిలో ఒకరిని మాత్రమే ఎన్నుకొని ఆనియోజకవర్గములో ఎన్నికలకు పోటీచేయదగిన అభ్యర్థిగా నిర్ణయించును. యీ కేంద్ర పార్లమెంటరీ బోర్డులో దేశంలోని మొత్తంహరిజనజనాభాకు తగిన హరిజన ప్రాతినిధ్య ముండాలి. కట్టకడపటి అపిలేట్ అధారిటీ కేంద్రపార్లమెంటరీ బోర్డే గనుక అట్టిప్రాతినిధ్యమవసరము.

నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ బోర్డుల హరిజన సభ్యులు, జిల్లా రాష్ట్ర కాంగ్రెసు కమిటీలు సూచించిన పేర్లలోనుండి క్రమంగా వడపోత పద్ధతిని ఎన్నికయి, అభ్యర్థులు నిర్ణయింపబడుతారు. గనుక ఇది ప్రజాస్వామ్య సూత్రాల కనుకూలముగా నుండును. రాజ్యాంగములో హరిజనుల కీయబడిన రిజర్వేషన్ సౌకర్యం వలన నిజంగా వారికిమేలుకలగాలంటే ఇదే సరియైన విధానం. ఈ విధానము ద్వారానే సవర్ణ హిందువులు, భాగ్యవంతుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి వారి చెప్పుచేతలలో నడుచుకొనే వారు గాక హరిజనుల యోగక్షేమాల కొరకు ధైర్యముగా స్వతంత్రముగా వ్యవహరించగలిగే హరిజన ప్రతినిధులు లభించుదురు గనుక పవిత్రమయిన మన రాజ్యాంగ చట్టాన్ని గూడ గౌరవించిన వారమగుదుము. హరిజనుల సమస్య అవతికాలములో పరిష్కారమగును.

అంతేగాక రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యత్వము కొరకు హరిజనులు పోటీ చేయుట, అందులో హరిజన ప్రాతినిధ్యము లేదేమని విచారపడుట అవసరముండదు. ఒకవేళ హరిజనసభ్యులెవరయినా ఎన్నికల కమిటీకి ఎన్నికయినను అట్టిసభ్యులు నియోజకవర్గంలోని హరిజనుల అభిమానానికి అనువయిన అభ్యర్థినే సమర్థించగలరనే ఆశలేదు. అట్టిసభ్యులు తమ స్వార్థము, స్వంత అభిమానమును అనుసరించి హరిజన అభ్యర్థుల నిర్ణయము చేయజూతురు.

హరిజనాభివృద్ధిని హృదయపూర్వకముగా కాంక్షించు వారు ఎన్నికల కమిటీ అవసరంలేకుండా పైనచెప్పిన అభ్యర్థుల నిర్ణయపద్ధతిని తప్పక కోరుతారని ఆశిస్తున్నాను.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలకమిటీ నిర్మాణమే అవసరంలేకుండా జనరల్ స్థానాల అభ్యర్థుల విషయంలోకూడా పైన వివరించిన పద్ధతిని అవలంబించి నియోజకవర్గములోగల పంచాయతీ బోర్డుల యావన్మంది సభ్యులు, జిల్లా రాష్ట్ర కాంగ్రెసు కమిటీల వారూ సంతరించిన జనరల్ అభ్యర్థులనే నియమించుకొనవచ్చును.

రాజకీయవాదులు, విజ్ఞాన వేత్తలు ఈ విషయాలపై మౌనం వహించి తగిన సలహాలు సూచించగలరని కోరుతున్నాను.



న్యూఢిల్లీలోని జాతీయ స్టేడియంలో పాఠశాలలకు చెందిన బాలవిద్యార్థుల వ్యాయామ ప్రదర్శనం.

తృతీయప్రణాళికప్రథమదశలోనే శ్రీశైలంప్రాజెక్టు

నంద్యాల సన్మాన సభలో పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు హామీ

నంద్యాల, నవం 13

శ్రీశైల జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమ దశలోనే ప్రారంభమౌతుందనీ దాని వల్ల విద్యుదుత్పత్తేగాక, వ్యవసాయ, పారిశ్రామికంగా అభివృద్ధి జరుగుతుందని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నంద్యాల పురపాలక సంఘము పౌర సన్మానము మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరిగిన సందర్భములో తెల్పారు.

తత్పూర్వ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీఆత్మకూరు నాగభూషణం, పురపాలకోన్నత పాఠశాలోపాధ్యాయ సంఘం, కోవెలకుంట్ల, ఆళ్ళగడ్డ, నంద్యాల తాలూకాల అర్హుల సంఘం, జిల్లా వాదస్వర విద్వాంసుల సంఘ మంత్రులకు వినతి పత్రాలను సమర్పించారు.

తదుపరి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇలా అన్నారు:

"నంద్యాల పురప్రజలు ఇంతటి ఘనస్వాగతమిచ్చినందులకు నాకెంతో సంతోషమైనది. ప్రతిసారి హృదయపూర్వకంగా ఆదరిస్తారు. ఇప్పుడు పరిపాలిస్తున్న మంత్రివర్గము ఏ మంత్రివర్గానికి తీసిపోకుండా విప్లావకమైన దృష్టితో న్యాయంగా పనిచేస్తున్నది. అయితే ఆంధ్రులను గురించి ఓ విషయము చెప్పదలచినాను. 1920 నుండి ఆంధ్రులు అన్ని రంగాలలో ఆదర్శప్రాయంగా అందరికంటె అగ్రస్థానం అలంకరించినవారనడంలో అతిశయోక్తి కాదు. ఈ విషయము ఏనాడో మహాత్మాగాంధి సైతం చెప్పారు. నిర్మాణ కార్యక్రమంలో, హిందీప్రచారంలో, హరిజనాభ్యుదయంలో, ఖాదీ ఉద్యమములో, జమీందారి రద్దు (శ్రీకళా వెంకట్రావు మద్రాసు రాష్ట్రంలో రివెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు) ఇనాం రద్దు, భాషాప్రయుక్త రాష్ట్రముగా, అధికార వికేంద్రీకరణలోనే గాక ఆవేశంలో, అనైక్యతలో, అసూయలో, అసహనంలో కూడా ఆంధ్రజాతి అగ్రతాంబూలం పుచ్చుకొన్నది.

అయితే వదీజలాల విషయాలపై ఇతర రాష్ట్రాల వారు 1951 చేసిన ఒడంబడికకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఆనాడు శ్రీ భక్తవత్సలం సాంకేతిక నిపుణులు దాదాపు 25 సంవత్సరాలవరకు ఈ ఒడంబడిక మార్చరాదని నిర్ణయించారు. కాని ఈనాడు మైసూరు, మహారాష్ట్ర మంత్రులు అన్యాయంగా అక్రమంగా మాట్లాడుతున్నారు. కానిఎప్పటికైనా ఆంధ్రులు తమలో అనైక్యత ఉన్నప్పటికి, రాష్ట్రస్థాయిలో మాత్రము ఆంధ్రజాతి ఏకకంఠంతో ఎలుగెత్తి చాటగలరని గుర్తుంచుకోవాలి. ఆ రాష్ట్రాల వారు ఈ ఒడంబడికను గురించి పగటి కలలు కంటున్నారు. ఈ ఒడంబడికను ఏనాటికి మార్చలేరని ఆంధ్ర ప్రజల తరపున, ప్రభుత్వము తరపున చెప్పుచున్నాను. ఏదో మాలో భేదాభిప్రాయాలున్నాయనే ఉద్దేశముతో వారు అలా మాట్లాడుతున్నారేమో. కాని మాలో అందరూ అన్ని పార్టీలు సహకరించగలరని తెలుసుకోవాలి. కమ్యూనిస్టు దేశాలలో పత్రికా, వ్యక్తి స్వాతంత్ర్యాలు లేని దేశాలలో విమర్శనలుండవు. కాని మన భారతదేశంలో అందులో ఆంధ్రదేశంలో విమర్శనలనుఆహ్వానిస్తాయి. మీ జిల్లానుండి ఆమోదముద్రవేసే ముఖ్యమంత్రి నా కుడి వైపున, జిల్లాలకు ప్రణాళికలను తయారు చేయగల మేధావిగుంటుంది నా ఎడమవైపున కలరు. అలాంటప్పుడు నేను మీకాలకు వారికంటె ఎక్కువగా చెప్పవలసిందేమీ లేదు. తర్వాత ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఎన్నికను గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

శ్రీ సంజీవయ్య హరిజనుడని నాయకునిగా ఎన్నుకొన్నామనే ప్రచారము నాకు చాలా విచారం కలిగించినది. కేవలం హరిజనుడేగాక, మంత్రిగా తనకున్న అపారమైన అనుభవాన్ని చూచి ఎన్నిక చేశాము. అయితే ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించిన మంత్రులు ప్రపంచములోని ఏ రాష్ట్రములోనైనా పరిపాలించవచ్చును. మన రాష్ట్రాన్ని పరిపాలించడము సులభంగాదు. మన రాష్ట్రంలో అన్ని విధాల కష్టపడటమేగాక కష్టాలను ఎదుర్కొనాలి. 284 మంది శాసనసభ్యులు ఏకగ్రీవంగా శ్రీ సంజీవయ్యను ఎన్నుకున్నారు. అఖిల భారత స్థాయిలో, అధిష్ఠానవర్గంకూడా మనముఖ్యమంత్రి నాయకత్వమును గురించిమాట్లాడుతారని శాసించినది" అన్నారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు: "శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కార్యసాధకులు, సుఖదుఃఖాలకు, ప్రాణాలకు కాని భయపడకుండా, కష్టపడి పనిచేసి తన కార్యాన్ని ఎలాగైనా సాధించగల మనిషి. ఆంధ్రప్రభుత్వము కష్టించి పనిచేసే ప్రతివారికి అన్ని విధాల అభివృద్ధి కెందేందుకు కృషిచేయగలరని ప్రభుత్వము తరపున హామీ ఇస్తున్నాను" అన్నారు.

మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ "శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణము ఆగిపోతుందని భయపడే ప్రజలకు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గట్టిగా వస్తుందని చెప్పడం వల్ల ముఖ్యంగా జిల్లా ప్రజలు సంతోషించారు. అయితేప్రజలుప్రభుత్వానికిసంపూర్ణసహకారమిస్తేపరిపాలనక్రమముగా సాగుతుంది" అనితెలిపారు.

మంత్రుల వెంట జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య (ఎం. పి), శ్రీ వై. మహానందిరెడ్డి, శ్రీ డి. పాండు రంగారెడ్డి, శ్రీ ఎస్. కె. లింగం, శ్రీ యర్ర గుడి దిన్నె తిమ్మారెడ్డి, శ్రీ పి. పుల్లారెడ్డి వున్నారు. —— (మా. వి)

నారాయణపురం సమితిలో స్త్రీ జనాభ్యుదయ కార్యక్రమం

నారాయణపురం, నవం 18

నారాయణపురం పంచాయతీ సమితి మునుగోడుప్రాంతగ్రామసేవికకుమారి డి. రాజమణి గుజ్జ గ్రామములో మహిళా మండలి స్థాపనకై ఎన్నిక జరిపినది. ఈ ఎన్నికలో ఈ క్రింద ఉదాహరించిన కార్యవర్గము ఎన్నికైనట్లు కుమారి డి. రాజమణి తెలియపరచినది.

శ్రీమతులు శ్రీదేవి (అధ్య), జె- జయప్రదాదేవి (ఉపాధ్య) టి- వెంకమ్మ (కార్యదర్శిని) అమృతమ్మ (గ్రామలక్ష్మి సభ్యురాండ్రు) టి-నరసమ్మ, ఆర్- నరసమ్మ, టి- నరసమ్మ, జె- కోటీశ్వరమ్మ, యస్- లక్ష్మమ్మ, టి- అనసూర్య, టి- నరసమ్మ, జి- భారతమ్మ, టి-నర్సమ్మ, టి-లక్ష్మమ్మ, యం- నారాయణమ్మ, కె- మల్లమ్మ, జి- జయప్రద, వి- అండమ్మ, వి- అహల్య, యం- మల్లమ్మ, కె- ధనలక్ష్మి, కె- అంజమ్మ, యం-పావమ్మ, టి- నరసమ్మ, సుశీలమ్మ, హైమావతమ్మ, లక్ష్మమ్మ, వి- అమృతమ్మ, జె- సుగుణమ్మ, యస్- రాములమ్మ, ఆర్- నరసమ్మ, నాగమణి, రమలమ్మ, వెంకట నరసమ్మ.

'సాంస్కృతికసంఘాలు సౌభ్రాతానికి నిలయాలుగా ఉండాలి'

"ఆజాదు భవను"కు ప్రారంభోత్సవము చేస్తూ ప్రెసిడెంట్ డా॥ రాజేంద్ర ప్రసాదు ఉద్బోధ

న్యూఢిల్లీ, నవం 12

"పరస్పరం అర్థం చేసుకొంటూ, సాంస్కృతిక సంబంధాల ద్వారా మానవులు తమ మధ్య సుహృద్భావం పెంపొందించుకోవాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవప్రమాణ చిత్రము ఆవిష్కరణ మహోత్సవ సందర్భములో భారత రిపబ్లిక్ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ అన్నారు ఈ సాంస్కృతిక సంఘాలు సౌభ్రాతృత్వమును అలవరచుకొనుటకుతగిన కేంద్రాలని కూడా వీరన్నారు.

భారత సాంస్కృతిక సంబంధాల శాఖ కేంద్ర కార్యాలయం అయిన "ఆజాద్ భవన్"కు ప్రారంభోత్సవం చేస్తూ ఆజాద్ గొప్ప తాత్వికుడనీ, వేదాంతిఅనీ, గొప్ప పండితుడనీ అభివర్ణించారు.

ఆజాద్ చిత్రాన్ని ప్రసిద్ధ చిత్రకారుడు శ్రీ కె.కె. హెబ్బార్ చిత్రించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఆజాద్ జీవ చిత్రమాణ పటావిష్కరణచేస్తూ స్వాతంత్ర్యము పొందిన తరువాత శ్రీ ఆజాద్ మనకు విద్యాశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమనీ, ఆయన చాలా విశాల హృదయుడనీ, దూరదృష్టిగలవాడనీ, విద్యావేత్తయనీ వాక్కుచ్చారు.

అంతకుముందు పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ అధ్యక్షులు శ్రీ ప్రసాద్‌కు, ప్రధాని నెహ్రూకు స్వాగతం చెబుతూ కౌన్సిల్ యొక్క కార్య కలాపాలను వివరీకరించారు. "ఈ సంస్థ సౌభ్రాతానికి నిలయమై మానవకోటికి శాంతిని, అభ్యున్నతిని ప్రసాదించిపెట్టేదిగా యుండగలదని" శ్రీ కబీర్ అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ కబీర్ కౌన్సిలు వారిచే సేకరింపబడిన ధనమును "ప్రధాని జాతీయ నిధి"కి గాను శ్రీ నెహ్రూకు చెక్కురూపంలో సమర్పించారు.

కౌన్సిల్ పరిపాలనా కార్యాలయములే కాక రెండు ప్రదర్శనశాలలు, పఠనమందిరము, పరిశోధనలకు అనువుగాఉండే ఒక గ్రంథాలయము కూడ "ఆజాద్‌భవన్" లో కలవు.

హత్యానేరం నుండి వైద్య విద్యార్థి విముక్తి

హైద్రాబాద్, నవం 18

పోచమ్మ అను ముదుసలి స్త్రీని మోటార్ సైకిల్‌ను నిర్లక్ష్యంగా నడిపి చంపాడని పోలీస్‌చే నేరారోపణ చేయబడిన వైద్యకళాశాల విద్యార్థి శ్రీ వజీర్ అలీని 4వ నగర మేజిస్ట్రేట్ శ్రీ సి. రంగారెడ్డి విడుదల చేశాడు.

అఫ్‌జల్‌గంజ్ పాత వంతెనను దాటుచున్న పైస్త్రీ ఫిబ్రవరి 29 న వజీర్ అలీ సైకిల్ మోటార్‌కు కొని చనిపోయియుండెను. విద్యార్థిపై నిర్లక్ష్యముగా సైకిల్ మోటారును నడిపినట్లు పోలీసు నేరారోపణ చేయలేక పోయిందని మేజిస్ట్రేట్ తన తీర్పులో పేర్కొన్నాడు.

——

నీలాఫలమండి బాలానందకేంద్రం ప్రథమవార్షికోత్సవము నవంబరు 14వ తేది సోమవారము సాయంత్రము 6 గం॥లకు లేబర్ వెల్ఫేర్ సెంటరు సమీపమున శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ (మేయరు) అధ్యక్షతన జరుగును. ఉత్పల సత్యనారాయణాచార్య, డి.వి. సుబ్రహ్మణ్యశర్మ, సురనా జానకీరాం, వి. మల్లికార్జునరావు పాల్గొంటారు.

ఆకే తన్న పాటగా పిడ్డలాగిద్దాలి
తన్న మనోహరమైన బ్రోక్స్లో సీరియల్లో
శక్తియవరు అనేక బణ్ణగళల్లి మత్తు సుందర,
ఆకర్షక ప్రింట్‌గళల్లి నానావిధద సాటిన్,
బ్రోకేడ్, టఫెట్టా, జార్జెట్ మత్తు
శ్రేష్ఠగళన్ను ఒదగిసుత్తారె.

Shakti Silks శక్తి సిల్క్స్
పోదార్ ప్యాలెస్ శక్తి మిల్ లిమి.,
పోదార్ చేంబర్స్, పారిక్ స్ట్రీట్, బొంబాయి-2.
shilpi-142

నేటి రాత్రి
బి. వి. ఎస్. ప్రొడక్షన్స్
భక్త
రఘునాథ్
(తెలుగు)

తా॥ జమున, సూర్యకాంతం, శాంతారావు, నాగయ్య, రేలంగి మరియు ఎన్. టి. రామారావు, గుమ్మడి.

కమల్- హైద్రాబాదు
ఆటలు: 2-30, 6-0 మరియు 9-30.
చిత్రా- సికింద్రాబాదు
నేడు 2 ఆటలు: 6-0 మరియు 9-30.
మరియు లక్ష్మి- వరంగల్
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.
(Trupix)

8 వ సంయుక్త వారము
అశోక్ పిక్చర్స్ కల్పన
అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి.
రాయల్
హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30
అలంకార్
సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-15, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
జగత్ పిక్చర్స్ విడుదల.
Trupix.

4వ సంయుక్త వారము
నటరాజ ప్రొడక్షన్స్
కాలాఆధ్రి
అశోక్‌కుమార్, శ్యామ, జానీ వాకర్
కృష్ణా లిబర్టీ
హైద్రాబాదు హైద్రాబాదు
నేడు 2 ఆటలు: 6-30, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
శ్రీ నిధి కార్పొరేషన్ విడుదల.
(Trupix)

14 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్. యం. వారి
భట్టి విక్రమార్క
(తెలుగు)

దీపక్ మహల్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 6-00, 9-30 గం॥
రాజరాజేశ్వరి- వరంగల్
అమర్ పిక్చర్స్ విడుదల.
(Nima)

సంక్షిప్తవార్తలు

వజ్రాలు, విలువైన రాళ్ళవేలం

కలకత్తా, నవం 12: సుమారు 25 లక్షల రూపాయల విలువైన వజ్రాలు, ఖరీదైన రాళ్లు కరోడ్గిరి అధికార్లచే నవంబర్ 15 నుండి వేలం వేయబడుతాయి. విమాన, నౌకా మార్గాలద్వారా యిటీవల కలకత్తా చేరిన వారి నుండి యీ వస్తువులు స్వాధీన పర్చుకోబడినవి.

నేపాల్‌లో భారీ ప్రాజక్టులు

ఖాట్మాండు, నవం 12: రు. 10కోట్ల ఖర్చుతో నిర్మించబడుతున్న ప్రాజక్టులకు నేపాల్ ప్రధాని కొయిరాలా, రాజు మహేంద్ర ప్రభృతులు నిన్న నేపాల్ అంతటా ప్రారంభోత్సవాలు చేశారు. 1950 విప్లవ 11వ వార్షికోత్సవ సందర్భంగా యీ ప్రాజక్టులు ప్రారంభించబడినవి.

ఇండియాకు బర్మా బియ్యం

న్యూఢిల్లీ, నవం 12: భారతదేశానికి బర్మా బియ్యం సరఫరాచేసే విషయంలోనూ, యితర అంశాలపైనా బర్మా వ్యాపార ప్రతినిధి వర్గానికి, భారతప్రభుత్వ ప్రతినిధివర్గానికిమధ్య చర్చలు జరుగుతున్నవి. బర్మాప్రతినిధి వర్గానికి పార్లమెంటరీ కార్యదర్శి యుగ్యా నాయకత్వం వహించారు. ఈ ప్రతినిధివర్గం కొన్ని విభాగాలుగా చీలి బొంబాయి, మద్రాస్, కొచ్చిన్, కలకత్తా, తోయంబత్తూరులలో పర్యటిస్తుందట.

విశాఖలో కళాశాల

విశాఖపట్నం, నవం 13- భారత నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ రాందాస్ కళాశాల మూడు రోజుల నిమిత్తమై మొన్న యిక్కడికి వచ్చారు- ఒక పెరేడ్ వందనాన్ని స్వీకరించారు- శ్రీమతి ధనం కళాశాల నౌకాదళం ఉద్యోగుల భార్యల సంఘ సమావేశానికి హాజరైనారు. సోమవారం కళాశాల గౌరవార్థం బ్రహ్మాండమైన పెరేడ్ ఏర్పాటు చేయబడుతుంది.

అమెరికా ఉపగ్రహం

వాండాన్‌బెర్గు, నవంబరు 13

అమెరికా నిన్న ఒక కేప్సూల్‌తో సిటిలైట్‌ను ప్రయోగించినది- అవి తూర్పు ఐరుపాదేశాల గుండా అనేక సార్లు పరిభ్రమించగలదని, కేప్సూల్‌ను రెండు దశలలో వేరు చేయవచ్చునని దాన్ని ప్రయోగించిన విమానదళం ఆశిస్తున్నది-

నగర వార్తలు

నిజాం ప్రయివేట్ ఎస్టేట్ మాజీ ఉద్యోగులచే నిరసన ప్రదర్శనలు

నిజాం ప్రయివేట్ ఎస్టేట్‌కు చెందిన పెక్కురు మాజీ ఉద్యోగులు, విధవలు ఎస్టేట్ నిర్వహణాధ్యక్షులు నవాబ్ దీన్‌యార్ జంగ్ వివాస గృహముముందు నూర్‌ఖాన్ బజారులో నిన్న ఉదయం 11 గంటలనుంచి ప్రదర్శనలు ప్రారంభించారు.

మాజీ ఉద్యోగులు, విధవలు ఒక ఊరేగింపుగా నేటి ఉదయం ఎస్టేట్ సంఘ సమావేశం జరుగుచున్నపుడు అచటికి వెళ్ళారు.

కింగ్‌కోఠి భవనము పరిసరాల్లో వారంరోజుల వరకు ఎట్టి ప్రదర్శనలు చేయగూడదని పోలీస్ కమిషనర్ చేసిన ఉత్తర్వు పాఠకులకు విదితమే.

మాజీ ఉద్యోగుల ప్రతినిధులతో కలియుటకు నవాబ్ నిరాకరించగా పై ప్రదర్శనల నారంభించినట్లు మాజీ ఉద్యోగుల సంఘ కార్యదర్శి తెలిపారు.

మాజీ ఉద్యోగుల, విధవలకై 5 రూపాయల అదనపు వేతనం చెల్లించ నంగీకరించియు వేతనంలో దానిని కలుపనందున పై నిరసన ప్రదర్శనలు చేయబడుచున్నవి.

నిజాంన కనుకూలమైన నినాదాలు చేస్తూ ప్రదర్శనలను సాగిస్తున్న వారి వల్ల యేలాటి అల్లరులు జరుగకుండ పోలీస్ తగు కట్టుదిట్టాలు చేసినది.

ముడి వస్తువులు, యంత్ర పరికరాల దిగుమతి

హైదరాబాద్, నవం 13

1960 అక్టోబరు లగాయతు 1961 మార్చితో అంతమయ్యే కాలానికై దిగుమతి వ్యాపారపు కంట్రోలు నిబంధనలు, భారత ప్రభుత్వంచే రెడ్ బుక్‌లో ప్రచురింపబడినాయి. వాస్తవముగా వినియోగదార్లయిన వారు (చిన్నరకం పారిశ్రామిక యూనిట్లు సాన్ పెడ్యూల్డు పారిశ్రామికయూనిట్లు)పైనపేర్కొన్న కాలానికిముడివస్తువులు (ఉక్కుమినహా), యంత్ర పరికరాల దిగుమతికిగాను దరఖాస్తులను మూడు ప్రతులువ్రాసి 1960 డిసెంబరు 15వ తేదీనాటికి, సందర్భాన్ని బట్టి తమ ప్రాంతానికి సంబంధించిన పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరుకుగాని, కమ్యూనిటీప్రాజెక్టు ఆఫీసరు (పరిశ్రమలు)కుగానీ లేదా పారిశ్రామిక ఎస్టేటు ఇంజనీరుకుగాని దాఖలు చేయాలి. దరఖాస్తుయొక్క ఒక ప్రతిని, ట్రజరీరసీదు, ఆదాయపు పన్ను వెరిఫికేషను సర్టిఫికేటులతో జోడించి 1960 డిసెంబరు 15 వ తేదీ లోపుగా పోస్టులైసెన్సింగ్ అథారిటికి నేరుగా పంపించాలి-

ఇనుము, ఉక్కు, టిన్ను రేకుల దిగుమతికై దరఖాస్తులను ఇదే ప్రకారము మూడు ప్రతులుగా వ్రాసి సందర్భాన్నిబట్టి పైనపేర్కొన్న అధికార్లలో ఎవరికైనా దాఖలు చేయాలి- ఒక ప్రతిని ట్రెజరీ చలానుతో జతపరచి "అసిస్టెంట్ ఐరెన్ అండ్ స్టీల్ కంట్రోలర్, 16 మెక్నికల్స్ రోడ్డు, మద్రాసు" చిరునామాకు 1960 డిసెంబరు 1 వ తేదీ లోపుగా పంపించాలి-

నిర్ణీత తేదీల తరువాత వచ్చే దరఖాస్తులు స్వీకరింపబడవు-

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళ వారం, నవంబర్ 15

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిం-వా, 8-30 తెలుగు రీజాయి: ఖయాల్, 8-45 పత్రికాసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము అంతస్థులు (నాటిక) రచన: రాజేశ్వరరావు, 1-00 మంగళాపోస్ట్ చార్; భజన్, 1-15 బెంగారీబాయి; ఖయాల్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసుడు, 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, పత్రికాసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలకు 4-15 పత్రికాసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు చిత్రసంగీత్, 7-30 సాహిత్యనందిని కథానిక వైశులో చనారాణి, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 పత్రికాసంగము (ఉర్దూ), 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 బెంగారీబాయి: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 శాస్త్రీయసంగీత్, 10-00 బెంగారీబాయి: ఖయాల్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 పత్రికాసార సమాప్తి.

మ: 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 ఎ.ఆర్. వెంకట్రామన్, 2-50 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ఎ.ఆర్. వెంకట్రామన్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఎ.ఆర్. వెంకట్రామన్, 9-30 సుభద్రా పరిణయం హరికథా శాలకేపం ఎమ్. యజ్ఞనారాయణ శర్మ భాగవతర్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుభోదయం, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ఎస్.సి. భానుమతి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 పత్రికాసార సమాప్తి.

3-00 బాలమురళీకృష్ణ మేళరాగ సంకీర్తనలు, 3-45 ఉన్నత పాఠశాలకు (హైదరాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 8-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే), 7-45 బొమ్మరిల్లుపాటలు, రచన; బి.వి. నరసింహారావు, 8-00 ఎస్.సి. భానుమతి, 8-30 కల్పలత-శ్రోతలుకోరినపాటలు, 9-00 ఆం-వా, 9-15 పునశ్చరణ-సంగీత శిక్షణ నుండి 9-30 హరికథ, (హైదరాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్ర ప్రదేశ్‌లో:

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవాలు

తాండూరు (కిచన్న పేట)

పంచాయతీసభ్యులు ఇతరగ్రామీణ ప్రముఖులు, తదితర ప్రజానీకము, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందముతో సహా ఈ క్రింది కార్యక్రమములు విజయవంతముగా కొనసాగించబడెను

(1) ప్రభాత్ ఫేరీ, (2) పతాకవందనము, (3) పంచాయతీ సభ్యుల సమావేశము, (4) శ్రమ దానాము (హరిజన వాడ బాట నొకదానిని వేయుట చేయుట), (5) పేదవిద్యార్థులకు బహుమతులు, 6. బహిరంగ సమావేశము.

ఇక బహిరంగ సమావేశములో సభ్యుల మరియు ఇతర పురప్రముఖుల ఆమోదముతో శ్రీ వెంకట్రామా రెడ్డి అధ్యక్ష పదవిని స్వీకరించారు. శ్రీ రామకృష్ణయ్యసహా యోపాధ్యాయులుఎల్లారెడ్డికాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ లక్ష్మాగౌడు, ఉడుత శంకరయ్య కార్యదర్శిగారలు ఉపన్యసించారు.

ఊరెళ్ళ

హైదరాబాదు జిల్లాలోని చేవెళ్ళ తాలూకునమితికి చెందిన ఊరెళ్ళ గ్రామమునందు గ్రామసర్ పంచ్ శ్రీబుచ్చప్ప గారిఅధ్యర్యమున 1వ నవంబర్ 1960 నాడు గ్రామప్రజలుపంచాయతీరాజ్య దినోత్సవమును జరుపుకొనిరి. విద్యార్థులు మరియు ప్రజలు గలిసి శ్రమదానముచేసి బండ్లబాటను బాగుచేసిరి- రాత్రి గ్రామజట్టు వీధినాటక మాడెను- సర్ పంచ్‌గారి స్నేహితుడును హైదరాబాదునందలి రెడ్డి ప్లవర్ మార్టు యజమానియునగు శ్రీ హనుమంతరెడ్డిగారు గ్రామ వీధి నాటక జట్టునకు దారముతో రు- 116/-లు విరాళ మొసగిరి-

ఇటాలియన్ విద్యార్థిని భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 13

మిలాన్‌లోని యూనివర్సిటా కాథాలికాడిల్ కాథోలిక్యూ తాలూకు హిందీవిద్యార్థిని కుమారి మేరియా ఆఫ్రిడిని భారత ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ 1960-61లో బహుమతియివ్వడానికి ఎంపికచేసినారు. ఆ బహుమతి భారత దేశానికి ఉచిత పర్యటన రూపంలో ఉంటుంది.

కుమారి ఆఫ్రిడి న్యూఢిల్లీ చేరి యిక్కడ మూడు రోజులున్నారు. భారతదేశంలో ఆమెనాలుగు వారాలు పర్యటిస్తారు. భారత దేశంలోని వివిధ విశ్వ విద్యాలయాలను, చారిత్రిక, సాంస్కృతిక ప్రాముఖ్యం గల స్థలాలనూ, సమాజవికాస ప్రాజెక్టులనూ ఆమె సందర్శిస్తారు. ఆమె రాజకీయ శాస్త్ర విద్యార్థిని. "భారత దేశములో వ్యవసాయ తరగతులు" అన్న విషయంపై ఆమె పరిశోధనా వ్యాసం వ్రాసింది.

రసాయన శాస్త్రం, భౌతిక విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ బహుమతి విజేతలు

హైదరాబాదు, నవం 13

రసాయన శాస్త్రంలోను, భౌతిక విజ్ఞాన శాస్త్రంలోను 1960లో నోబెల్ బహుమతులను సంపాదించిన శాస్త్రజ్ఞులు, విజ్ఞానానికి వారు చేసిన సేవగురించి వరుసగా ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వి. సుబ్బారావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజిక్సు డిపార్టుమెంటు అధిపతి ప్రొఫెసర్ కె. ఎస్. అయ్యంగార్ విశ్వవిద్యాలయ కార్యక్రమంలో నవంబరు 14వతేదీన మధ్యాహ్నం 1-30 నిముషములకు ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రంద్వారా ప్రసంగాలు చేస్తారు. ఈ ప్రసంగాలను హైదరాబాదు విజయవాడ మీటర్లపై వినవచ్చును.

గణేశ్ కంపెనీవి దోచినదొంగలు పోలీస్ కైవసం

హైదరాబాద్, నవంబరు 13

గుల్జార్ హౌస్ నందలి గణేశ్ అండ్ కంపెని నుండి అక్టోబరు నెలలో రు. 8,000 విలువగల నగలు అపహరించారనే నేరంపై యూసఫ్‌ఖాన్, అహమద్ మియా, సయ్యద్ ఇబ్రాహీం అను ముగ్గురిని నగర పోలీస్ (నేర శాఖ) నిన్న నిర్బంధంలోకి తీసుకుంది. వారినుండి రు. 1000 విలువగల నగలుకూడ పోలీస్ వశపరుచుకుంది.

రాకపోకలు

ఆర్థిక మంత్రి శ్రీ కానూ బ్రహ్మానందరెడ్డి నవంబర్ 19 న శాసనసభ్యులు దేరి నిజామాబాద్ జిల్లా కల్వాలకు వెళ్తారు. 11న్నర గంటలకు యల్లారెడ్డి శాలూకాయందలి గంధారిలో పిల్లల ఆరోగ్య కేంద్రము నారంభించి ఆదే రాత్రి రాజధానికి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సచాలక్ష్మి నవంబర్ 14